News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :108 | ఖమ్మం | బుధవారం, జూన్ 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కాంగ్రెస్, బీజేపీ చెరో ఎనిమిది

# కారు జీరో



### గులాబీ ఓట్లు బీజేపీకి బదిలీ.. 7 చోట్ల బీఆర్ఎస్ డిపాజిట్లు గల్లంతు

**తెలంగాణ తెచ్చిన పార్టీ! పదేళ్లపాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా రాష్ట్రాన్ని ఏలిన పార్టీ! గత ఎన్నికల్లో 'సారు.. కారు.. పదహారు' అని నినదించిన పార్టీ! ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో 'జీరో' అయిపోయింది! 'మగాడివైతే ఒక్కటంటే ఒక్క సీటు తెచ్చుకో' అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేసినట్లే.. ఒక్క చోటా గెలవలేకపోయింది! ఆ పార్టీకి చెందిన మెజారిటీ ఓట్లు బీజేపీకి బదిలీ అయ్యాయి! అందుకే బీజేపీ అనూహ్యంగా ఎనిమిదిచోట్ల విజయం సాధించింది! పాలమూరులో ఓడినా ఎనిమిది సీట్లతో కాంగ్రెస్ పరువు దక్కించుకుంది!**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత దయనీయ స్థితికి దిగజారింది. రాష్ట్రంలోని 17 స్థానాల్లో ఒక్కటి కూడా దక్కించుకోలేకపోయింది. దీంతో ఈసారి లోక్‌సభలో ప్రాతినిధ్యం కోల్పోనుంది. ఏకంగా ఏడు స్థానాల్లో గులాబీ పార్టీ డిపాజిట్ కోల్పోయింది. ముక్కోణపు పోటీలో కేవలం రెండు చోట్ల (ఖమ్మం, మహబూబాబాద్) మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు. నిజామాబాద్, జహీరాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ స్థానాల్లో డిపాజిట్ కోల్పోయారు. మొత్తంగా 14 చోట్ల గులాబీ పార్టీ మూడో స్థానానికే పరిమితమైంది.

హైదరాబాద్‌లో ఏకంగా నాలుగో స్థానానికి దిగజారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల పరంగా కూడా బీఆర్ఎస్ దారుణంగా దెబ్బతిన్నది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్లలో సగం కూడా తెచ్చుకోలేకపోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే స్థానాలను గెలచుకున్న బీఆర్ఎస్.. మొత్తం పోలైన ఓట్లలో 37.35 శాతంతో 87,53 లక్షల ఓట్లు సాధించింది. కానీ, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో 16.68 శాతంతో దాదాపు 36.38 లక్షల ఓట్లకే పరిమితమైంది. కొద్ది నెలల వ్యవధిలోనే ఏకంగా 60 శాతం ఓట్లు (51.48 లక్షలు) కోల్పోయింది. ఆ పార్టీ పుట్టినప్పటి నుంచి జరిగిన ఎన్నికల్లో.. తొలిసారిగా ఒక్క సీటు కూడా గెలవని పరిస్థితి నెలకొంది.

**మెదక్‌లోనూ మూడోస్థానమే..**

ఉద్యమ సమయం నుంచి గులాబీ పార్టీ తన ప్రభావాన్ని చూపిన మెదక్ పార్లమెంటు పరిధిలో కూడా కారు బోల్తా కొట్టింది. ఈ స్థానంపై బీఆర్ఎస్ శ్రేణులు గట్టి నమ్మకంతో ఉన్నప్పటికీ.. అక్కడ కూడా బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితమైంది. ఈ పార్లమెంటు పరిధిలోని గజ్వేల్ అసెంబ్లీకి పార్టీ అధినేత కేసీఆర్, సిద్దిపేటకు సీనియర్ నేత హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో గులాబీ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు అన్ని ప్రయత్నించింది. కానీ, ఆ ఇద్దరు నేతల ప్రభావం కూడా అక్కడ పనిచేయలేదు. ఎన్నికల వేళ ముమ్మర ప్రచారం చేయడంతోపాటు రోడ్డుషోలు చేపట్టినప్పటికీ.. ఆశించిన ఫలితాన్ని రాబట్టలేకపోయింది. మెదక్ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలకు గాను 6 చోట్ల

వివరాలు 2లో..



- బీజేపీ బలం రెట్టింపు.. హైదరాబాద్‌లో మజ్లిస్‌దే హవా
- నల్లగొండలో కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ.. రాష్ట్రంలోనే రికార్డు
- రెండోసారి గెలిచిన కిషన్‌రెడ్డి, సంజయ్, అర్వింద్
- మెదక్‌లోనూ కారు బోల్తా.. 14 చోట్ల మూడో స్థానం
- రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు తగ్గిన 51 లక్షల ఓట్లు
- కంటోన్మెంట్ అసెంబ్లీ సీటు కాంగ్రెస్‌దే
- గులాబీ పార్టీకి తగ్గిన 51 లక్షల ఓట్లు

### తెలంగాణలో బీజేపీ నుంచి గెలిచిన అభ్యర్థులు వీళ్లే

అదిలాబాద్ గొడమ్ నాగేష్
నిజామాబాద్ ధర్మపురి అరవింద్
కరీంనగర్ బండి సంజయ్
మెదక్ రఘునందన్ రావు
మహబూబ్ నగర్ డీకే అరుణ
సికింద్రాబాద్ కిషన్ రెడ్డి
మల్కాజ్ గిరి ఈటల రాజేందర్
చేవెళ్ల కొండా విశ్వేష్వర్ రెడ్డి

### తెలంగాణలో గెలిచిన కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థులు వీరే

నల్గొండ - కుందురు రఘువీర్ రెడ్డి
భువనగిరి - చామల కిరణ్ కుమార్ రెడ్డి
జహీరాబాద్ - సురేష్ షెట్కర్
మహబూబాబాద్ - బలరాం నాయక్
పెద్దపల్లి - గడ్డం వంశీ కృష్ణ
వరంగల్ - కడియం కావ్య
నాగర్ కర్నూల్ - అభ్యర్థి మల్లు రవి
ఖమ్మం - రఘు రాం రెడ్డి

## కేంద్రంలో మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం



- ఇది ప్రజాస్వామ్య దేశంలోనే అతిపెద్ద విక్టరీ
- ఈసీ ఎన్నికల ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేసింది
- మూడోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది
- తెలంగాణలో మా సీట్ల సంఖ్య పెరిగింది
- ఏపీలో చంద్రబాబు, బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఎన్డీయేతోనే ఉన్నారు
- ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం
- ప్రజలు మాపై పూర్తి విశ్వాసాన్ని ఉంచారు
- ఒటర్లకు రుణపడి ఉంటా
- సబ్ కా స్థాత్ సబ్ కా వికాస్ అనే మంత్రం పని చేసింది

వివరాలు 2లో..

## ఏపీలో కూటమి హవా...

### ప్రతిపక్ష హోదా కూడా రాని వైసీపీ



హైదరాబాద్: ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైంది. టీడీపీకి136, బీజేపీకి 8, జనసేన 21 సీట్లలో స్పష్టమైన ఆధిక్యతలు సాధిం చి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. అధికార వైసీపీ కేవలం 10 స్థానాలకే పరిమితం కావడం గమనార్హం. జగన్ క్యాబినెట్ లో పనిచేసిన మంత్రులు కూడా ఓడిపోయారు.

వివరాలు 2లో..

### జూన్ 9న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం

ఏపీలో ఎన్డీయే కూటమి చరిత్ర తిరగరాసే విజయం దిశగా సాగుతోంది. 160సీట్లలో అధిక్యత సాధించిన కూటమి భారీ విజయం నమోదు చేయటం ఖాయంగా కనిపిస్తోంది. జనసేన పోటీ చేసిన 21అసెంబ్లీ స్థానాల్లో 20చోట్ల ఆధిక్యత సాధించగా 2ఎంపీ స్థానాల్లో ఆధిక్యత ప్రదర్శిస్తోంది. 2019లో భారీ విజయం సాధించిన వైసీపీకి ఈసారి ప్రతిపక్ష హెూదా కూడా దక్కుతుందో లేదో అన్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల ఫలితాలకు ముందే డేట్ అనౌన్స్ చేసిన టీడీపీ ఇప్పుడు చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ చేసే పనిలో పడ్డారు. జూన్ 9న అమరావతిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉంటుందని పార్టీ శ్రేణులు ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

## కూటమి నేతలో మాట్లాడి భవిష్యత్ నిర్ణయం

- టీడీపీ,జేడీయూ మద్దతుపై కూటమితో చర్చిస్తాం
- రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కష్టపడ్డారు
- ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించింది
- పార్టీలను విడదీశారు.. సీఎంలను జైల్లో వేశారు
- మోదీకి సీట్లు వస్తున్నాయంటే స్టాక్ మార్కెట్లు పడిపోతాయా?
- మేం ఇచ్చిన హామీల అమలకు కట్టుబడి ఉన్నాం
- మోదీ, ఆదానీ మధ్య ఉన్నది అవినీతి సంబంధం
- రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్య ప్రజలే
- ఎన్నికల్లో నైతిక విజయం ఇండియా కూటమిదే

వివరాలు 2లో..



# ఏపీలో కూటమి హవా..

- మొదటి పేజీ తరువాయి

ఫలితాల సరళిని గమనించిన పలువురు మంత్రులు కౌంటింగ్ కేంద్రాల నుంచి అర్ధాంతరంగా బయటికి వెళ్లిపోయారు.

**టీడీపీ సంబరాలు**

ఎన్నికల ఫలితాలు అనుకూలంగా రావడంతో టీడీపీ సంబురాలు చేసుకుంటోంది. టీడీపీ కార్యకర్తలు పటాకులు కాల్చుతూ, స్వీట్లు పంచుతూ తీన్మార్ నృత్యాలు చేస్తున్నారు.

**ప్రధాన ప్రతిపక్ష హోదాపై నీలి నీడలు**

ఫలితాల సరళి చూసిన తర్వాత వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 10 స్థానాల్లోనే ఆ పార్టీ ఆధిక్యంలో ఉంది. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే మరో రెండు స్థానాల్లో విజయం సాధించాలి.

**చంద్రబాబు విక్టరీ.. కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్న ఫ్యామిలీ**





ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించే దిశగా అడుగులు వేస్తుంది. టీడీపీ 135 జనసేన 21 బీజేపీ 7 సీట్లతో ఆధిక్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అధికార వైసీపీ మాత్రం ఘోర పరాజయంకు అడుగులు వేస్తుంది. 175 సీట్లకు పోటీ చేసిన వైసీపీ 12 స్థానాల్లోనే తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తుంది. దీంతో ఏపీలో ప్రభుత్వం మారినట్టుగానే ఫలితాలు కనిపిస్తున్నాయి.

మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. విక్టరీ సింబల్ చూపిస్తూ ఫోటోలను వదిలారు. కేక్ కట్ చేసి విజాయాన్ని పంచుకున్నారు. ఏపీలోని అన్ని టీడీపీ కార్యాలయాల వద్దకు కార్యకర్తలు భారీగా చేరుకుంటున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ చెరో ఎనిమిది కారు జీరో

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఒక చోట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండగా.. ఎంపీగా మాత్రం ప్రజలు బీజేపీ అభ్యర్థిని గెలిపించారు. ఇక మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోనైతే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నా.. మూడోస్థానమే మిగిలింది. శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా ఒక్క ఎంపీ స్థానం కూడా దక్కించుకోలేకపోవడంతో గులాబీ శ్రేణులు నైరాశ్యంలో మునిగిపోయాయి. పైగా, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కూడా సిటింగ్ స్థానాన్ని కోల్పోయింది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. తాజాగా ఈ స్థానాన్ని కాంగ్రెస్ దక్కించుకోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య మరింత తగ్గింది.

# కూటమి నేతలో మాట్లాడి భవిష్యత్ నిర్ణయం

కేంద్రం ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు, నితీశ్ కుమార్ కీలకంగా మారనున్నారు. ఎందుకంటే కేంద్రంలోప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 543 స్థానాలకు గానూ మ్యాజిక్ ఫిగర్ 272 స్థానాలు కావాలి. ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. టీడీపీ 16, జేడీయూ 14 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. దీంతో చంద్రబాబు, నితీశ్ వైపు ఎన్టీయే, ఇండియా కూటమి చూస్తోంది. సంప్రదింపులు జరిపేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ లోక్ సభ ఎన్నికల్లో కేవలం బీజేపీ పైనే కాదని అనేక సంస్థలతో పోరాటం చేశామని ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు విడుదలైన నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఈడీ, సీబీఐ వంటి సంస్థలకు కూడా వ్యతిరేకంగా ఇండియా కూటమి పోరాటం చేసిందన్నారు. ఎందుకంటే ఈ సంస్థలను ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారన్నారు. దేశానికి మా కూటమి కొత్త విజన్‌ను ఇచ్చిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తాము యుద్ధం చేశామన్నారు. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రులను కూడా జైల్లో పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు మా పార్టీ అకౌంట్లను కూడా సీజ్ చేశారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పోరాటం చేశారన్నారు.

ఈ దేశాన్ని నడిపించడానికి మోదీ, అమిత్ షాలు అవసరం లేదని ఈ ఎన్నికల ద్వారా ప్రజలు చెప్పారని పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ ప్రజలు ఇండియా కూటమికి భారీ సీట్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగాన్ని కాపాడారని వ్యాఖ్యానించారు. అమేథీ నుంచి తమ పార్టీ అభ్యర్థి కిశోర్ లాల్ శర్మ గెలవడం హర్షం వ్యక్తం చేశారు. రేపు ఇండియా కూటమి నేతలం సమావేశమై తదుపరి ఏం చేయాలో చర్చిస్తామన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ చతికిల పడడంపై కేటీఆర్ తొలి స్పందన

**ఈ ఎదురుదెబ్బ చాలా నిరాశకు గురిచేస్తోందన్న మాజీ మంత్రి**

**ఓటమి ఎదురైనా కష్టపడుతూనే ఉంటామని ప్రకటన**

**24 ఏళ్ల సుదీర్ఘ కాలంలో అన్నీ చూశామని వ్యాఖ్యానించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

లోక్‌సభ ఎన్నికలు-2024లో బీఆర్ఎస్ పార్టీ దారుణంగా విఫలమైంది. తెలంగాణలోని మొత్తం 17 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలిచే పరిస్థితి లేదు. కాంగ్రెస్ 8 స్థానాలలో గెలుపొందగా, బీజేపీ 4 స్థానాలలో గెలిచి మరో 4 స్థానాలలో ఆధిక్యంలో ఉండగా, ఒక స్థానంలో ఎంఐఎం ముందంజలో ఉంది. బీఆర్ఎస్ 'సున్నా' సీట్లకు పరిమితమవ్వడం ఖాయమైంది. ఈ దారుణ పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలిసారి స్పందించారు.



నేటి (మంగళవారం) ఎన్నికల ఫలితాల్లో తగిలిన ఎదురుదెబ్బ కచ్చితంగా చాలా నిరాశకు గురిచేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఓటమి ఎదురైనప్పటికీ కష్టపడుతూనే ఉంటామని, ఫినిక్స్ పక్షి మాదిరిగా పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

టీఆర్ఎస్ స్థాపించి 24 ఏళు అవుతోందని, ఈ సుదీర్ఘ కాలంలో అన్నీ చూశామని అన్నారు. అద్భుతమైన గెలుపులు, విజయాలు, అనేక ఎదురుదెబ్బలను పార్టీ చూసిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పార్టీ సాధించిన అతిపెద్ద విజయమంటూ ఆయన అభివర్ణించారు. ప్రాంతీయ పార్టీగా ఉండి వరుసగా రెండు సార్లు రాష్ట్ర ఎన్నికల్లో మంచి మెజారిటీతో విజయాలు సాధించామని పేర్కొన్నారు. 2014లో 119కి 63 సీట్లు, 2018లో 119కి 88 సీట్లు దక్కించుకున్నామని కేటీఆర్ ప్రస్తావించారు. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు సాధించి ప్రస్తుతం 1/3వ వంతు స్థానాలతో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు.

# కరీంనగర్ నుంచి గెలిచిన అనంతరం బండి సంజయ్ ఏమన్నారంటే...!

**అసెంబ్లీ ఎన్నికల్లోనే బీజేపీ గెలవాల్సింది.. కానీ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మారని వ్యాఖ్య**

**తాను చేసిన పోరాటాన్ని కరీంనగర్ ప్రజలు గుర్తించి ఇప్పుడు గెలిపించారన్న బండి సంజయ్**

**ఆరు గ్యారెంటీల అమలు కోసం తాను పోరాడుతానని ప్రజలు నమ్మారని వ్యాఖ్య**



అసెంబ్లీ ఎన్నికల్లోనే బీజేపీ గెలవాల్సిందని... కానీ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు ఆ పార్టీకి ఓటేశారని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గం నుంచి బండి సంజయ్ సమీప కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావుపై 2.25 లక్షల భారీ మెజార్టీతో గెలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ మూడో స్థానంలో నిలిచారు. కరీంనగర్ నుంచి గెలిచిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... కరోనా సమయంలో కరీంనగర్ ప్రజల కోసం తాను పని చేశానని, పేద ప్రజల కోసం తాను పోరాడానని... అందుకే ప్రజలు తనను గెలిపించారన్నారు.

శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ఉన్న ప్రజలు బీజేపీని గెలిపించాలని భావించారన్నారు. కానీ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఇప్పుడు మరోసారి తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరించారన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం తాను పోరాడుతానని నమ్మి ప్రజలు తనను గెలిపించారన్నారు.

# పోటీ చేసిన రెండుచోట్లా గెలిచిన రాహుల్ గాంధీ

**వయనాడ్‌లో సీపీఐ అభ్యర్థిపై 3.5 లక్షల మెజార్టీతో విజయం**

**రాయ్‌బరేలీ నుంచి 3.7 లక్షల మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ నేత**

**హసన్ నుంచి ఓడిపోయిన ప్రజ్వల్ రేవణ్ణ**

**తిరువనంతపురంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ విజయం**



కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తాను పోటీ చేసిన రెండు స్థానాలలో విజయం సాధించారు.

కేరళలోని వయనాడ్ నుంచి రెండోసారి గెలిచారు. సమీప సీపీఐ అభ్యర్థి యానీ రాజాపై 3.5 లక్షల మెజార్టీతో గెలుపొందారు. ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి 3.7 లక్షల మెజార్టీతో గెలిచారు. ఇక కర్ణాటకలోని హసన్ నుంచి ఎన్డీయే కూటమి అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ ఎం అయ్యర్ చేతిలో 43వేల మెజార్టీతో ఓడిపోయారు. తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి బీజేపీ అభ్యర్థి అన్నామలై రెండో స్థానంలో కొనసాగుతున్నారు. తిరువనంతపురంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ విజయం సాధించారు. ఇక్కడి నుంచి శశిథరూర్ వరుసగా నాలుగోసారి గెలిచారు.

# నేటి నుంచి ప్రజాపాలన

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన లోక్ సభ అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. గెలిచిన అభ్యర్థులు వాళ్ల పదవీ కాలంలో రాష్ట్రాభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి

# గుడివాడలో కొడాలి నానికి ఘోర ఓటమి

**టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము చేతిలో 51 వేల ఓట్ల తేడాతో పరాజయం**

**ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే కౌంటింగ్ కేంద్రం వెళ్లిపోయిన నాని**

**వరుసగా నాలుగు విజయాల తర్వాత గుడివాడలో నానికి ఎదురైన ఓటమి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు-2024లో పలువురు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు అనూహ్య రీతిలో ఓటమి పాలైయ్యారు. ఆ జాబితాలో గుడివాడ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని (వెంకటేశ్వర రావు) కూడా చేరిపోయారు. తన ప్రత్యర్థి, టీడీపీ నేత వెనిగండ్ల రాము చేతిలో ఆయన దారుణ ఓటమిని చవిచూశారు. వెనిగండ్ల రాము ఏకంగా 51 వేల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కాగా మాజీ మంత్రి, గుడివాడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కొడాలి నాని ఓట్ల లెక్కింపు సమయంలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి నిరాశగా వెనుదిరిగి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఉదయం ఫలితాల సరళిని గమనించిన ఆయన అక్కడి నుంచి వెనుదిరిగారు. కాగా గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని 2004 నుంచి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు టీడీపీ నుంచి గెలిచిన ఆయన.. ఆ తర్వాత రెండు పర్యాయాలు వైఎస్సార్సీపీ నుంచి విజయం సాధించారు. జగన్ కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు కూడా నిర్వర్తించారు.

# చంద్రబాబు గారూ... మీ పాలనలో ఏపీ దూసుకెళ్లాలి: తమిళనాడు సీఎం స్టాలిన్

**ఏపీలో టీడీపీ ప్రభంజనం**

**సొంతంగా 136 స్థానాలు కైవసం చేసుకునే దిశగా టీడీపీ**

**చంద్రబాబుకు, టీడీపీకి శుభాకాంక్షలు తెలిపిన స్టాలిన్**



ఏపీలో టీడీపీ, దాని మిత్రపక్షాలు అద్భుత విజయాలు నమోదు చేయడం పట్ల తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు, టీడీపీ విజయదుందుభి మోగించడం పట్ల శుభాభినందనలు తెలియజేస్తున్నాను. మీ నాయకత్వంలో ఏపీ పురోగతి సాధించాలని, రాష్ట్రంలో శ్రేయస్సు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజల ఆశలను, వారి కలలను సాకారం చేస్తారని ఆకాంక్షిస్తున్నాను అంటూ సీఎం స్టాలిన్ ట్వీట్ చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ సొంతంగా 136 స్థానాలు కైవసం చేసేందుకు పరుగులు తీస్తుండగా, జనసేన 21, బీజేపీ 8, వైసీపీ 10 స్థానాలు దక్కించుకునే అవకాశాలున్నాయి.

# కేంద్రంలో మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ అధికారం చేపట్టబోతుందన్నారు ప్రధాని మోదీ. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందన్న ప్రధాని మోది.... సబ్?కా సాత్? .. సబ్?కా వికాస్? మంత్రం గెలిచిందన్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్లలో చేసిన అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడతామన్నారు. 2024 ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్? కు కృత్షతలు తెలిపారు మోదీ. భారత ప్రజాస్వామ్యం దేశానికే ఆదర్శమన్నారు. ఇది విక్షిత్? భారత్?కు స్ఫూర్తి విజయమన్నారు. జమ్ముకశ్మీర్? ఓటర్లు కొత్త చరిత్ర సృష్టించారన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య విక్టరీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారన్నారు. బీజేపీకి దేశ ప్రజలు అద్భుతమైన విజయాన్నిఅందిచారని... తెలంగాణలో బీజేపీ గెలిచిన స్థానాల సంఖ్య రెట్టింపు అయిందన్నారు. ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. జగన్నాథుడి ఆశీస్సులతో దేశంలో బీజేపీ గెలిచిందన్నారు. 1992 తరువాత కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారం చేపట్టబోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్?లో చంద్రబాబు నేతృత్వంలో.. బీహార్? లో నితీష్? ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందన్నారు. అరుణాచల్? ప్రదేశ్?, సిక్కిం, ఒడిశాలో అద్భుతమైన విజయం సాధించామన్నారు. కేరళలో తొలిసారి బీజేపీ ఒక స్థానంలో గెలుపొందామన్నారు. మధ్యప్రదేశ్?, ఛత్తీస్? ఘడ్?, ఢిల్లీ , గుజరాత్?, ఉత్తరాఖండ్?, హిమాచల్? ప్రదేశ్? రాష్ట్రాల్లో క్లీన్ స్వీప్? చేశామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రగతికి పెద్దపీట వేస్తుందని ప్రధాని మోది అన్నారు. దేశంలో ఎన్నికలు నిర్వహణ ప్రతి ఒక్కరు గర్వించేలా ఉందన్నారు, ఇది భారతీయుల విజయమన్న మోదీ.. దేశ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశాన్ని సాంకేతిరంగంలో అభివృద్ధి చేస్తామన్నారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ఎన్డీఏ పాలన చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజనీతికి కట్టుబడి ఉందన్నారు. ఎన్డీఏ విజయం సాధించడంలో జేపీ నడ్డా చేసిన కృషిని కొనియాడారు.

# మహబూబాబాద్ గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా.....

- నా విజయానికి కారణం కాంగ్రెస్ కార్యకర్తల కష్టం....
- కాంగ్రెస్ నాయకుల సమిష్టి కృషి వల్ల నాకు భారీ మెజారిటీ వచ్చింది.....
- మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పోరిక బలరాం నాయక్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,**
తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజారిటీతో విజయం సాధించారు.

గెలుపు ఏకపక్షం అని తెలిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ కౌంటింగ్ ఏజెంట్ తో కలిసి బయటికి వచ్చి విజయ్ చిహ్నం చూపిస్తూ, తన విజయానికి కారణం కాంగ్రెస్ కార్యకర్తలకు కష్టం అని, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమిష్టి కృషితోనే ఈ భారీ మెజార్టీ సాధ్యమైందని అని ఆయన అన్నారు.

గెలుపు సంబరాలలో ఎంపీ బలరాం నాయక్ తో పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, భూక్య రంగ, మహమ్మద్ జిందా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము ,కిసాన్ సెల్ నాయకులు దర్శి సాంబశివరావు, తాండ్ర నరసింహారావు, ఐఎన్టియుసి నాయకులు రాగం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ,ఎండీ నవాబ్, షాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయ పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

- రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోండి.
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో జూన్ 8వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశం ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి జి. భానుమతి తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు మంచి అవకాశమని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులు అప్పీలు కు అవకాశం లేని అంతిమ తీర్పు అని అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కాంపౌండబల్ కేసులు, సివిల్ కేసులు,యాక్సిడెంట్ కేసులు చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు, బ్యాంకు ప్రి -లిటిగేషన్ కేసులు, టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు.

# సింగరేణి పీ ఓ ను కలిసిన ఐ ఎన్ టి యు సి బృందం.

- పివిఎన్ఆర్ సెంటినర్ కాలనీలోనీ సమస్యలను పరిష్కరించండి.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** సత్తుపల్లి లోని జేవిఆర్ ఓసి లో మరియు స్థానిక పివిఎన్ఆర్ సెంటినర్ కాలనీలో సమస్యల మీద ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ప్రహల్లాద ని కలిసిన ఐ ఎన్ టి యు సి బృందం.సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో వివిధ సమస్యల మీద ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ప్రహ్లాద ని కలిసి వివరించిన ఐఎన్టీయూసీ నాయకులు .
జేవియర్ ఓపెన్ కాస్ట్ లో డంపర్స్ పార్కింగ్ యార్డు డంపర్ స్ రిపేర్ సంబంధించి స్పేర్ పార్ట్స్ గురించి మరియు జేవిఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగస్తులకు ప్లే డేలు పెంచాలని కోరినారు .ఓవర్ మాన్ రూమ్ ఎక్స్టెన్షన్ గురించి , స్థానిక సింగరేణి క్వార్టర్స్ లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం , కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరితగతిన చేయాలని ,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, కార్మికుల కుటుంబాలకై సూపర్ బజార్ ను ఏర్పాటు చేయాలని, పిఓ కి విన్నవించినారు .ఈ సమస్యల మీద పిఓ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీలు ఎర్ర భట్టి విక్రమార్క క్రాంతి కుమార్ పెట్ సెక్రటరీ రామారావు జాయింట్ సెక్రెటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ అసిస్టెంట్ సెక్రటరీ కోటి సురేష్ ఐవి రెడ్డి రామస్వామి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు మరియు ఇతర ఐ ఎన్ టి యు సి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణిలో పలు సమస్యలపై చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన కోట శివశంకర్.

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి హెడ్ ఆఫీస్ లో సోమవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కలిసి పలు విషయాలపై వినతి పత్రాలు అందించారు. సింగరేణిలో ఇంటర్నల్ ఎక్స్టర్నల్ నోటిఫికేషన్లు హైకోర్టు తీర్పు ప్రకారం ఇంటర్నల్ అభ్యర్థులకు 33% ఉద్యోగాలు కేటాయిస్తే బయట నిరుద్యోగ అభ్యర్థులకు 66% ఉద్యోగాలు కేటాయించాలని చైర్మన్ ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సింగరేణిలో ఐటిఐ అప్రెంటిస్ పూర్తి చేసిన అభ్యర్థులతో మాత్రమే పిట్టర్ ఎలక్ట్రిషన్ పోస్టులను నింపాలని బీటెక్ ఎంటెక్ చదివిన అభ్యర్థులు చిన్న ఉద్యోగాలకు అప్లై చేసి పోటీ పడడం వలన ఐటిఐ చదివిన అభ్యర్థులు వారితో పోటీ పడలేక నిరుద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని బి.టెక్ ఎం.టెక్ చదివిన వాళ్లు మళ్లీ ఇంటర్నల్ ప్రమోషన్స్ తో పై స్థాయిలోకి వెళ్లిపోవడం వల్ల నిజమైన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని వెంటనే ఈ సమస్యను పరిష్కరించి నోటిఫికేషన్లు చేర్పులు మార్పులు చేయాలని చైర్మన్ ని విన్నపించారు. సింగరేణి ఎడ్యుకేషన్ విద్యా వ్యవస్థను మొత్తం నాశనం చేస్తున్న సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాండెంట్ నికోలస్ ని ఆ బాధ్యతల నుంచి వెంటనే తొలగించాలని విద్యార్థుల సమస్యల పై పోరాడుతుంటే మేము ఆమె దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కరించకుండా మా దగ్గరికి వచ్చిన ఆడవాళ్ళతో అక్రమ సంబంధాలు అంటగట్టి మమ్మల్ని వేధింపులకు గురిచేస్తున్న నికోలస్పై ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని మీరు చర్యలు తీసుకోకపోతే ఎస్సీ కమిషన్ కి మీరు నేరుగా హాజరై మీరు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వస్తుందని కోటా శివశంకర్ కచ్చితంగా నికోలస్పై చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ హాస్టల్ లో కాలేజీ అటాచ్డ్ హాస్టల్ పర్మిషన్ తీసుకుంటే జూనియర్ ఇంటర్ డిగ్రీ విద్యార్థినీలకు ప్రతినెల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు 1500 మెస్ చార్జీలు వస్తాయని గత పది సంవత్సరాల నుంచి కొట్లాడుతుంటే ఇంత వరకు పర్మిషన్ తీసుకురావడం లేదని దీని వెనక కాలేజీ హాస్టల్ వార్డెన్ చేతివాటం ఉందని అందుకే అనుమతులు రావడంలేదని అనుమతులు తీసుకురాకుండా అధికారులకు తప్పుడు నివేదికలు అందిస్తుందని ఈ విషయంలో విద్యార్థులని మేల్కొల్పి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని కోటా శివశంకర్ చైర్మన్ కి తెలియజేశారు. అదేవిధంగా అక్రమంగా అన్యాయంగా ఎటువంటి తప్పులు లేకపోయినా గత 21 సంవత్సరాల నుంచి ఎంతో నిజాయితీగా పనిచేస్తున్న హాస్టల్ కేర్ టేకర్ ని ఉద్యోగం నుంచి అకారణంగా తొలగించడం జరిగిందని పై సమస్యల న్నిటి నీ మీరు పరిష్కరించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ని విజ్ఞప్తి చేశారు.

# రామసహాయం రఘురాం రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘు రాం రెడ్డి భారీ విజయం సాధించిన సందర్భంగా ఖమ్మం జిల్లా ఎమ్ పీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం కౌంటింగ్ హాల్ వద్ద కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసినరు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీ అందించినందుకు ధన్యవాదములు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఖమ్మం జిల్లా మంత్రివర్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అభివృద్ధి, తెలంగాణ రాష్ట్ర పథకాలే ప్రజలు కాంగ్రెస్ పార్టీ కీ కనివిని ఎరుగని మెజారిటీ వచ్చింది అని కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికి ధన్యవాదములు తెలిపినరు.

# సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ.

- మహిళా చట్టాల అమలులో పాలకులు విఫలం.
- మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి.
- కొత్తగూడెంలో ఘనంగా మహిళా సమాఖ్య ఆవిర్భావ వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,** కొత్తగూడెం : సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. సిపిఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ డబ్ల్యూ) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఉత్సవాలు జరిపారు. తొలుత సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో లక్ష్మి కుమారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొట్టమొదటిగా పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాడం చేస్తోందన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని, మహిళలాకు ఎక్కడ అన్యాయం జరిగినా స్పందిస్తూ న్యాయం జరిగే వారు బాధిత మహిళలకు అండగా నిలుస్తోందన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాల్లు మామిడాల ధనలక్ష్మి, కరిష రత్నకుమారి, మంద నిర్మల, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, ఎస్ కె. షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, ఎం.అనసూర్య, ఎం.విజయలక్ష్మి, ఎస్ కె. షమీమ్, కె.నాగమణి, బి.శాంతి, ప్రమీళ, సమ్మక్క నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టిడిపిలో జోష్ నింపిన ఆంధ్ర ఫలితాలు



**కూటమి గెలుపుతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు....**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,** అన్ని సర్వేలను తలకిందులు చేస్తూ ఆంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ తెలుగుదేశం కార్యకర్తల లో నూతన ఉత్సాహం నెలకొంది. గత నెల 13వ తారీకు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి అఖండ విజయాన్ని సాధించి అధికార వైసీపీని మట్టి కరిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేయడంతో భద్రాచలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు భవిష్యత్తుకి ఓటు వేశారని అందులో భాగంగానే కూటమి ఎవరు ఊహించని అద్భుత విజయాన్ని సాధించిందని అన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖున తెలుగువారి ఆత్మగౌరానికి ప్రత్యేకగా నిలిచిన నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంతో పాటు కేంద్రంలో కూడా కీలక భూమిక పోషించ బోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల సైకో పాలనకు చరమగీతం పాడెందుకు టిడిపి జనసేన బిజెపి కూటమి రాజకీయ ఎత్తుగడలో భాగంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఐక్యంగా పనిచేసే తెలుగు వారి ఆత్మ గౌరవం నిలబెట్టారని ఈ విజయంతో ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కూడా సంబరాలు జరుపుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ చెట్టపాక మండల తెలుగుదేశం నాయకులు మువ్వ శ్రీనివాస్, కొడాలి శీను ఖమ్మంపాటి సురేష్ కుమార్ కుంచాల రాజారాం తాళ్లూరి చిట్టిబాబు అభినేని శ్రీనివాసరావు కోనేరు రాము పాల్గొన్నారు.

# తాటికొండ నాగప్రసాద్ పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎంఎల్ఏ కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,** పాల్వంచ: పట్టణ పరిధిలోని వెంగళరావునగర్ కాలనీ కి చెందిన తాటికొండ నాగప్రసాద్ సోమవారం ఆకస్మికంగా మృతి చెందాడు. మృతి వార్త తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్వంచ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకుని నాగప్రసాద్ మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూనంనేనితో పాటుగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, కోటి నాగేశ్వరరావు, ఎస్ కే లాల్ పాషా, జకరయ్య, కుర్రు రమేష్, కాసర్ల రామారావు గుండాల సృజన్లి తదితరులు ఉన్నారు.

# ఏపీలో జనసేన, టీడిపి విజయంతో సంబరాలు

- టేకులపల్లి లో భారీ బైక్ ర్యాలి
- కోదండ రామాలయం లో 51 కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లింపు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,జూన్ 04,**
ఏపీ అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ఫలితాల లో టీడీపీ, జనసేన, బీజెపి పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి భారీ విజయం సాధించిన సందర్భంగా పార్టీ శ్రేణులు మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని కోదండ రామాలయం లో 51 కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బోడ్డు రోడ్డు సెంటర్ లో టపాసులు కాల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గుడిపూడి మోహన్ రావు , రాయల ప్రశాంత్,రాయల రాజేష్, మూడ్ రాజకుమార్,మూడ్ వెంకటేశ్వర్లు,గోరెంట్ల రవి, సామినేని సాయి, అనిల్, జాటోత్ కిరణ్ పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా డీకే అరుణ విజయంతో

- మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని షాద్ నగర్ లో
- సంబరాలతో అంబరానీ అంటిన బీజేపీ శ్రేణులు

( సీకే న్యూస్ ) షాద్ నగర్ ముఖ్య కూడలిలో బాన బాణా సంచాలు కలుస్తూ సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ విజయం పట్ల వాళ్లు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ యొక్క విజయోత్సవ సంబరాలలో బిజెపి నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కులూరు వెంకటేష్ గుప్తా, చెంది మహేందర్ రెడ్డి, భూపాల చారి, పసుల నరసింహ యాదవ్, ఆకుల ప్రదీప్,శివ, నరేందర్ రెడ్డి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు విజయోత్సరాల్లో పాల్గొన్నారు





## పోరిక బలరాం నాయక్ ఘన విజయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04, అత్యధిక మెజారిటీ లభించిన సందర్భంగా భోగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల మధ్య నాయకులు మధ్య శుభ సందర్భాన్ని నెమరు వేసుకుంటూ స్వీట్లు పంచారు. మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం చాలా సంతోషం, భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి బలరాం నాయక్ కచ్చితంగా పనిచేస్తారని ఈ సందర్భంగా అన్నారు, ఈ యొక్క విజయాన్ని ఆనందిస్తూ మహిళ నాయకురాలు అందరూ డాన్స్ చేసి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. వేడుక చేసుకున్న వారిలో తాండ్ర నరసింహారావు బంధం శ్రీనివాస్ గౌడ్ అన్నం రామ్ రెడ్డి , భూక్యా రంగా, రాచమల్ల రాము, సాబీర్ ,బండారు నాగేశ్వరరావు , దర్శి సాంబశివరావు, దర్శి వెంకయ్య చౌదరి, బండారు తిరుపతయ్య, జగ్గా పుల్లారావు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, కట్టా కళ్యాణి ,పందాల సరిత, తుమ్మల రాణి ,జగ్గా కుమారి, రూప ,కుమారి ,ఒంపులు దేవకి బొంత రమణ ,నీరజ తదితరులు స్వీట్లు పంచి విజయోత్సపు వేడుకలను చేసుకున్నారు.

## రాయి పల్లి గ్రామంలో ప్రాథమిక పారశాల ను నీడ్స్ సంస్థ వ్యవస్థాపకులు కానుగంటి శ్రీశైలం పరిశీలన




సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఏం మండలం కేంద్ర ంలోని రాయి పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ను నీడ్స్ మంచి పరిసరాలు విద్య అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం గారు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలను మూత్రశాలలు ఆట స్థలాన్ని మంచినీటి సదుపాయాన్ని కరెంట్ ఫిట్టింగ్ పనులు దగ్గరుండి చేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోరే రమేష్ యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సీయోను వార్షిక ఉత్సవాలు ఘనంగా పోలంపల్లిలో







చేగుంట జూన్ 04 ( సీకే న్యూస్ )చేగుంట మండల్ పోల్లంపల్లి గ్రామంలో సోమవారం 03 .04.05. తేదీల వరకు సీయోను ప్రార్ధన మందిర ఆవరణలో జరుగుతున్న నాలుగవ సీయోను మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది కావున దేవుని బిడ్డలు మరియు అనేకులు పోలంపల్లి లో జరగబోయే మూడు దినాల కూడికలకు అనేకులు రావాలని దేవుని ప్రార్థించడం జరుగుతుంది. అలానే అనేక ఆత్మలతో మహోత్సవాలు దేవుని ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఆమెన్ ఈ కార్యక్రమంలో సంఘ కాపరి అక్కం రాజశేఖర్ .సంఘ సభ్యులు. బొయాజ్ . పీటర్. జోసెఫ్. లాజర్. ఇస్సాకు ఆకుల. పౌలు. నరేష్. రమేష్. కుమార్. అజయ్ అఖిల్ అభిలాష్ తేజ. విష్ణు. షటక్. నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కూరెళ్ళలో సాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామంలో ఉప్పల సాలయ్య మృతి చెందిన సందర్భంలో మంగళవారం సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పళ్ళవెంకటరెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు వారి కుటుంబాన్ని పరామర్శించారు తెలంగాణ భూ పోరాటంలో సాలయ్య సహకారం అందించే వారిని గుర్తు చేశారు వారి కుటుంబం అంకితభావంతో పార్టీలో కొనసాగుతున్నారని అన్నారు



## ఘనంగా ఎమ్మెల్సీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్

లాకవతు గిరిబాబు జన్మదిన వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 04,యువ నాయకుడు.. యువతరానికి ఆదర్శప్రాయుడు. కష్టాల నుంచి ఎదిగిన నిత్య కృషివలుడు. ప్రజా సేవయే పరమావధిగా ముందుకు నడుస్తున్న నాయకుడు.. కష్టం అని గడప తొక్కిన ప్రతి ఒక్కరినీ ఆదుకునే దయ గుణం.. మానవత్వానికి నిలువెత్తు రూపం. ఎమ్మెల్సీ ఎన్నికల వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లకావత్ గిరిబాబు పుట్టినరోజు సందర్భంగా వేపలగడ్డ వారి నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఊడల దినేష్, భూక్యా రాంబాబు, గుమ్మడి మహేష్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు?

## చౌటుప్పల్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- టపాసులు పేల్చి స్వీట్లు పంచిన నాయకులు, కార్యకర్తలు
- చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు విజయోత్సవ ర్యాలీ





సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జూన్ 4:భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీగా అత్యధిక మెజార్టీతో భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన సందర్భంగా మంగళవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి విజయోత్సవ ర్యాలీతో హోరెత్తించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడంపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, కొయ్యడ సైదులు గౌడ్, బాబా షరీఫ్, చిన్న గోని అంజయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహ,మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కుర్నాల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గుడ్డేటి యాదయ్య,కామిశెట్టి భాస్కర్, బోయపల్లి అరుణ్ గౌడ్,అశ్విన్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,బొడిగే అరుణ్ గౌడ్ ,బండమీది ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విజయం కాంగ్రెస్ దే...

- బీ అర్ ఎస్, బీజేపీ కుమ్మక్కై బీసీ బిడ్డ పై కుట్ర చేశాయి..
- కాంగ్రెస్ కి ఓటేసిన ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటా: నీలం మధు.

సి కె న్యూస్ ప్రతినిధి పటాన్చెరు / పటాన్చెరు మండలం చిట్కూరు గ్రామంలో ఎన్ ఎం ఆర్ క్యాంప్ ఆఫీసులో ప్రధాన ఉద్దేశించి మాట్లాడిన నీలం మధు ముదిరాజ్ మెదక్ పార్లమెంటు ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి చెందిన నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని ఆ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఫలితాలు అనంతరం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశారని ఆరోపించారు.రెండు పార్టీల అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే ఓర్వలేక కుట్రలు పన్నారన్నారు. అయినా ప్రజలు ఆ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ తనకు నైతిక విజయం అందించేలా ఓట్లను వేశారన్నారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు నుంచి తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అగ్ర నేతలు



సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ గార్ల తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తనను కుటుంబ సభ్యుడిలా ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఓడినా
నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ భవాని మాత అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు





సికె న్యూస్ ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట శ్రీ భవాని మాత అమ్మవారి దేవాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ సమీపంలో ఉన్న శ్రీ అంబా భవాని మాత దేవాలయంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తన అనుచర వర్గంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపీపీ, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు, తనకు ఓటు వేసి గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేయనున్నట్లు వివరించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమస్యలపై శాసన మండలిలో ప్రస్తావించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం పెట్టి ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెంధి శ్రీనివాస్ రెడ్డి, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, శివా చారి, ఎలికట్ట మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్ యాదవ్ తోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు ఉన్నారు.

## చంద్రబాబు కి, పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర.



సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పరిపాలన ధక్షకుడు, విజనరీ లీడర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య .

# ప్రజలారా.. మీ రుణం తీర్చుకుంటా



ఖమ్మం ఎంపీగా భారీ విజయం తర్వాత రఘురాం రెడ్డి

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: ఉభయ జిల్లాల ప్రజలు ఎంతో ఆదరించి.. గొప్ప విజయాన్ని అందించారని, కచ్చితంగా విశేష సేవలతో ప్రజల రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద గల
కిట్స్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్ర ఆవరణలో మీడియాతో మాట్లాడారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంతో కష్ట పడ్డారని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజలు తనను ఎంతో విశ్వసించి 4,67,847 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపునిచ్చారని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేసుకుంటానని అన్నారు. వారి కష్టాన్ని ఎప్పుడూ మరువనని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తన ఈ విజయానికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు.

# సి.సి రోడ్డు కాంట్రాక్టర్ల జేబుల్లోకి డబ్బులు, గాల్లోకి ప్రయాణికుల ప్రాణాలు.

- "అభివృద్ధి మాటల్లోనే చేతల్లో కాదు.!"
- "విశాలమైన పంచాయతీ రోడ్లను అభివృద్ధి పేరుతో అడుగులలో కుదింపు"
- "పర్యవేక్షణ అధికారులను రాత్రి కలిస్తే చాలు పగలు సైట్ మీదకి రారు, అని పలు ఆరోపణలు వెల్లడి.?"
- "పొలిటికల్ నీడలో అనర్హులకు డెవలప్మెంట్ టెండర్ అర్హతలు.!"
- "ప్రమాదాన్ని ప్రోత్సహిస్తున్న నాయకులను ప్రజలు మర్చిపోతారా.!"







**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్":** ఇటీవల ములుగు జిల్లాలోని పలు మండలాలలో స్పెషల్ బడ్జెట్ తో గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా వివిధ రకములైన మండల అభివృద్ధి కార్యక్రమాలు మండల అధికారుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ నేపథ్యంలో వెంకటాపురం మండలంలోని గ్రామపంచాయతీ విశాలమైన రోడ్లను కాస్త అభివృద్ధి పేరుతో సిసి రోడ్ డెవలప్మెంట్ నేపంతో ఉన్న విశాలమైన రోడ్లను కాస్త సిసి రోడ్లు వేసి భయాందోళన రోడ్లగా మార్చిన పరిస్థితులు ములుగు జిల్లా వ్యాప్తంగా నెలకొన్నాయి. ఉదాహరణ:- వెంకటాపురం మండలంలోని కర్ల బజార్ - జగదాంబ సెంటర్- చుక్కల- వీరాపురం- అరుణాచలపురం-పెద్ద గొల్లగూడెం-పాత్ర పురం- చెరుకూరు-జగన్నాధపురంబిగ్రామాలలో రోడ్డు వేశారు మట్టి మరిచారు అని ప్రయాణికులు పలుమార్లు పత్రిక ముఖంగా వెల్లడించినప్పటికీ అధికారుల స్పందన మాత్రం శూన్యం. ఇది ఇలా ఉండగా సిసి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కాకమునుపే రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులనే భయభ్రాంతికి గురిచేసి సంబంధిత శాఖకు మండలాల నుంచి ఫోన్ చేసి అధికారులను శారీరిక మరియు మానసిక ఒత్తిళ్ళను కలగజేసి మా పార్టీ వాడు మా మనిషి అనే ప్రత్యేక పదాలను వాడి మరమ్మతులు పూర్తి కాకమునుపే బిల్లులను ఒడ్డెక్కిస్తున్నారు అనే ఆరోపణలు పంచాయతీ వీధులలో చక్కర్లు కొడుతున్నాయి. ఉన్నత చదువులు చదువుకున్న ఐ.ఏ.ఎస్ - ఐ.పీ.ఎస్/ అధికారుల కంటే పలక బలపం పట్టని రాజకీయ నాయకులకే చట్టాలు సైతం వనకడం పై పలు గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈనెల రెండవ వారంలో బడి పిల్లల బడులు పున: ప్రారంభం కావస్తున్నందున పంచాయతీ వీధులలో స్కూల్ పిల్లల ఆటోలు తిరిగేందుకు సైతం వీలులేని ఇటీవల ఏర్పరిచిన పంచాయతీ సిసి రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి ప్రమాదకరమైన సీసీ రోడ్డు అంచులను మట్టి వేసి సదును చేయాలని ములుగు జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంత గ్రామస్తుల మనవి .

# సత్తుపల్లిలో బిజెపి విజయోత్సవ సంబరాలు .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** సత్తుపల్లి మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ , ఎమ్మార్పీఎస్ నాయకులు ,కార్యకర్తలు ఎన్డీఏ కూటమి విజయోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని సుభాష్ సర్కిల్ వద్ద బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీపై మూడోసారి విశ్వాసం , నమ్మకం చూపిన దేశ ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ,అదే విధంగా ఖమ్మం పార్లమెంటు లో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి దాదాపు 1,25,000 ఓట్లు రావడం జరిగిందని ఒక రూపాయి ఓటర్లకు ఇవ్వనప్పటికీ భారతీయ జనతా పార్టీని ఖమ్మం జిల్లాలో ఆదరించిన ఓటరు దేవుళ్ళందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమికి అప్రతిహత మెజారిటీ కట్టబెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి తీటుగా 8 ఎంపీ స్థానాలు గెలుచుకోవటం చాలా సంతోషకరంగా ఉందని ఇంతటి ఘన విజయాన్ని అందించిన తెలంగాణ ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ రుణపడి ఉందన్నారు .అదేవిధంగా ఎప్పుడు నెహ్రూ సమయంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి రావడం జరిగిందని ఆ రోజున ప్రాంతీయ పార్టీలు ప్రస్తుతం ఉన్నంత బలంగా లేవని దానివల్ల ఆ రోజుల్లో నెహ్రూ కి సాధ్యమైందని, కానీ ప్రస్తుత తరుణంలో ప్రాంతీయ పార్టీలు బలంగా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల్లో కూడా వరుసగా మూడోసారి భారతీయ జనతా పార్టీ పట్ల నరేంద్ర మోడీ గారి పట్ల దేశ ప్రజలందరూ తిరుగులేని విశ్వాసాన్ని నమ్మకాన్ని చూపించారని దేశ ప్రజలందరి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమికిఓటు వేసిన ప్రతి ఒక్కరికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ సందర్భంగాభారతీయ జనతా పార్టీ నాయకులకు శాలి శివ,శివ యాదవ్,తెనాలి అశోక్,బాణోత్ విజయ్,రహీమ్ తుల్లా,చీకటి వసంతరావు, సుభని, పామ్మి నరసింహారావు, సురేటి శివ కృష్ణ,వేముల లక్ష్మీ నారాయణ,మెరుగు శేషగిరి రావు,నాగార్జున మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు, పొట్రు వెంకట రామారావు,మల్లూరు మోహన్, రాచర్ల చందు,వినుకొండ రమేష్, తిమిడి రాంబాబు,ఉండవల్లి శ్రీకాంత్, వొబులినేని గణేష్, కార్యకర్తలకు, జనసేన పార్టీ నాయకులకు,ఆళ్ళ నరేష్, శెట్టి సాయికుమార్,సంపటం వంశీ, ఉప్పు రామకృష్ణన్, సూరిశెట్టి అనిల్,జయ్ చంద్ర గుప్త, సైఫ్ మరియు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్, నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు .

# రఘురాంరెడ్డిది ఆల్ టైం రికార్డు

- ఇంతటి మెజారిటీని అందించిన ప్రజలకు రుణపడి ఉంటాం
- ఉభయ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణుల కృషి మరువలేనిది
- బీఆర్ఎస్ రాష్ట్రంలో బీజేపీకి బీ పార్టీ లా వ్యవహరించింది
- రెండు మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరగడం ఖాయం
- కాంగ్రెస్ ఎంపీ విజయానంతరం కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం లోక్ సభ ఎంపీగా రామ సహాయం రఘురాం రెడ్డి ని గతంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో 4.67లక్షల ఆల్ టైం రికార్డు మెజారిటీని అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద గల కిట్స్ కళాశాల లోని కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మాట్లాడారు. 18 వ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఖమ్మంలోని ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుంచి ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదని అన్నారు. రాష్ట్రం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది సీట్లు అందించారని, హైదరాబాద్ మొదటి నుంచి ఎంఐఎం సోదరులు గెలుస్తారనీ తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కంటే 1.67 శాతం అధికంగా ఓట్లు నమోదయ్యాయని అన్నారు.

బీఆర్ ఎస్, బీజేపీ ది అంతర్గత ఒప్పందం

రాష్ట్రం లో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను పెట్టి ఓట్లు బీజేపీకి పడేలా చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అంతర్గతంగా చేసుకున్న ఒప్పందం తోనే 8 సీట్లు గెలవగలిగారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని బతికించుకుందాం..

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అంటే ఈ సారి ఇండియా కూటమి కి మద్దతు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరుగుతాయి అని అన్నారు. ఒంటరిగానే కేంద్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న బీజేపీ వారి అహంకారానికి ప్రజలు ఫుల్ స్టాప్ పెట్టారని అన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న వారు మరోసారి పునరాలోచించాలని కోరారు.

## కురవిలో మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు



**సికె న్యూస్ ప్రతినిధి,కురవి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహబూబాబాద్ జిల్లా కురవిలోని వీరభద్రస్వామి ఆలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. ఆయన సతీమణి పొంగులేటి మాధురి తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్ధించినట్లు తెలిపారు.

## చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యం

- ఎవరూ ఊహించని మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
- మీ వాణిని ఆర్ఆర్ఆర్ ఢిల్లీలో వినిపిస్తారు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. 4,62,011 లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక పరిధిలోని ప్రజలంతా ఏం కావాలని కోరుకుంటున్నారో.... వారి పక్షాన ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని సోనియమ్మ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ దిగ్గజాలు హర్షించేలా ఖమ్మంలోని కాంగ్రెస్ శ్రేణులంతా సంబురాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యం

- ఎవరూ ఊహించని మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
- మీ వాణిని ఆర్ఆర్ఆర్ ఢిల్లీలో వినిపిస్తారు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. 4.62,011 లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక పరిధిలోని ప్రజలంతా ఏం కావాలని కోరుకుంటున్నారో.... వారి పక్షాన ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని సోనియమ్మ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ దిగ్గజాలు హర్షించేలా ఖమ్మంలోని కాంగ్రెస్ శ్రేణులంతా సంబురాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# లోక్‌సభ ఫలితాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తొలి స్పందన ఇదే

## ఈ ఫలితాలు నరేంద్ర మోదీకి నైతికి ఓటమి అన్న కాంగ్రెస్ చీఫ్

## మోదీ వ్యతిరేక ఆదేశమని వ్యాఖ్య

## బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రాలేదని విమర్శించిన ఖర్గే

లోక్‌సభ ఎన్నికలు-2024 ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఈ ఫలితాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నైతిక ఓటమి అని వ్యాఖ్యానించారు. మోదీకి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు వచ్చిందని అన్నారు. బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడం మోదీకి నైతిక, రాజకీయ ఓటమి అని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలు ప్రజాతీర్పు అని, మోదీ వ్యతిరేక ఆదేశమని ఖర్గే అన్నారు. బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రాలేదని పేర్కొన్నారు. లోక్‌సభ ఫలితాల నేపథ్యంలో పార్టీ సీనియర్లు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్‌లతో కలిసి ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. కాగా ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలతో రేపు (బుధవారం) కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా తాము ఎలాంటి ప్రకటనా చేయబోమని, కూటమి సమావేశంలో చరిస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 6.30 గంటల సమయానికి ఎన్డీఏ కూటమి 117 ఎంపీ స్థానాలను కైవశం చేసుకోగా.. మరో 177 స్థానాల్లో కూటమి అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. ఇక ప్రస్తుతానికి 73 స్థానాలను గెలుచుకున్న బీజేపీ 168 స్థానాల్లో లీడింగ్‌లో ఉంది. ప్రస్తుతం ట్రెండ్స్‌ను బట్టి బీజేపీ ఒంటరిగా 241 స్థానాలను మాత్రమే గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇండియా కూటమి అనూహ్య రీతిలో పుంజుకొని స్థానాలను దక్కించుకోవడం ఖాయంగా మారింది. 231 స్థానాలు గెలుచుకునే దిశగా పరుగులు పెడుతోంది. ఇప్పటికి 49 సీట్లను గెలుచుకున్న ఇండియా కూటమి పార్టీలు.. మరో 182 సీట్లలో ఆధిక్యంలో ఉన్నారు.



## పులివెందులలో సీఎం జగన్ గెలుపు.. మెజారిటీ ఎంతంటే..?

వైఎస్ జగన్మోహన్ రెడ్డికి **61,687** ఓట్ల మెజారిటీ

జగన్‌కు పోలైన **1,16,315** ఓట్లు

టీడీపీ అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డికి **54,628** ఓట్లు

కాంగ్రెస్ అభ్యర్థి ధృవ్ కుమార్ రెడ్డికి **10,083** ఓట్లు



పులివెందులలో వైసీపీ అభ్యర్థి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపొందారు. సమీప ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పై 61,687 ఓట్ల మెజారిటీతో జగన్ విజయం సాధించారు. భారత ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం జగన్‌కు 1,16,315 ఓట్లు రాగా.. రవీంద్రనాథ్ రెడ్డికి 54,628 ఓట్లు పోలయ్యాయి. ఇక మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ధృవ్ కుమార్ రెడ్డి 10,083 ఓట్లు దక్కించుకున్నారు. ఇదిలాఉంటే.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసీపీ భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ కేవలం 10 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. 2019 ఎన్నికల్లో 153 సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించిన వైసీపీని ఈసారి ఓటర్లు తిరస్కరించారనే చెప్పాలి. 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమికి ఓటర్లు బ్రహ్మరథం పట్టారు.

## చీపురుపల్లిలో మంత్రి బొత్సకు తప్పని పరాజయం... కళా వెంకట్రావు జయభేరి

ఏపీ మంత్రులకు ఎదురుగాలి

**11,971** ఓట్ల తేడాతో బొత్స ఓటమి

చీపురుపల్లిలో బొత్సపై విజయం సాధించిన కళా వెంకట్రావు

చీపురుపల్లిలో నోటాకు **2,855** ఓట్లు



ఏపీ మంత్రివర్గంలో ఒకరిద్దరు మినహా మిగతా అందరినీ ఓటమి పలకరించింది. జగన్ క్యాబినెట్ లో పురపాలకశాఖ మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించిన బొత్స సత్యనారాయణకు పరాజయం ఎదురైంది. చీపురుపల్లి నియోజకవర్గంలో బొత్స సత్యనారాయణ 11,971 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. బొత్సపై టీడీపీ సీనియర్ నేత కిమిడి కళావెంకట్రావు విజయం సాధించారు. మొత్తం 20 రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి కళా వెంకట్రావుకు 88,225 ఓట్లు వచ్చాయి. బొత్సకు 76,254 ఓట్లు పడ్డాయి. మంత్రి బొత్స ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజకవర్గంలో నోటాకు 2,855 ఓట్లు పడడం గమనార్హం.

## చంద్రబాబు, పవన్, లోకేశ్ కంగ్రాట్స్: రామ్ గోపాల్ వర్మ

ఏపీ ఎన్నికల ఫలితాలను చూసి ప్లేటు ఫిరాయించిన ఆర్‌జీవీ

చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లకు అభినందనలు తెలుపుతూ ట్వీట్

అప్పటివరకూ విమర్శలు గుప్పించిన ఆర్‌జీవీ ఇలా మారిపోవడంపై నెటిజన్ల ఫైర్



ఏపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలను చూసి వివాదస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ప్లేటు ఫిరాయించారు. ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ దిశగా దూసుకెళ్తున్న కూటమిని ప్రశంసించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నారా లోకేశ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడులకు అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. కాగా, అప్పటివరకూ విమర్శలు గుప్పించిన ఆర్‌జీవీ ఇలా మారిపోవడంపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక టీడీపీ, జనసేనలను విమర్శిస్తూ గతంలో రామ్ గోపాల్ వర్మ ఎక్స్ (ట్విట్టర్) వేదిగా తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను పోలిన పాత్రలతో కొన్ని సినిమాలు కూడా తీశారాయన.

## కౌంటింగ్ ట్రెండ్ దెబ్బకు స్టాక్ మార్కెట్లు ఢమాల్

లోక్ సభ ఎగ్జిట్ పోల్స్ కు, నేటి ఫలితాలకు చాలా తేడా

తీవ్ర ఒడిదుడుకులకు గురైన సెన్సెక్స్, నిఫ్టీ

ఒక్కరోజే 4 వేల పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

**2020** తర్వాత గరిష్ఠ నష్టాలు చవిచూసిన నిఫ్టీ



లోక్ సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ కు, వాస్తవ ఫలితాలకు భారీ తేడా కనిపించిన నేపథ్యంలో, భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులతో దాదాపు కుప్పకూలాయి. సెన్సెక్స్ ఒక్కరోజే 4 వేల పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ నాలుగేళ్లలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో నష్టాలు చవిచూసింది. ఈ ఉదయం 8 గంటలకు దేశవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా, బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ ట్రేడింగ్ ల్లో వేచిచూసే ధోరణి కనిపించింది. కానీ ఫలితాలు వెల్లడయ్యే కొద్దీ మార్కెట్లు తీవ్ర ఒత్తిళ్లకు లోనయ్యాయి. ముగింపు సమయానికి సెన్సెక్స్ 4,390 పాయింట్ల నష్టంతో 72,079.05 వద్ద క్లోజయింది. నిఫ్టీ 1,379 పాయింట్ల నష్టంతో 21,884.50 వద్ద ముగిసింది. ఇవాళ ఎన్డీయే కూటమి 400 మార్కుకు దరిదాపుల్లో ఉన్నా స్టాక్ మార్కెట్ల పరిస్థితి మరోలా ఉండేది. కానీ, ఫలితాలు భిన్నంగా ఉండడంతో మార్కెట్ సూచీలు అతలాకుతలం అయ్యాయి.

## ఏపీలో టీడీపీ హ్యాట్రిక్ గెలుపు వీరులు వీరే!

### ఏపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ ప్రభంజనం

### ఒంటరిగానే 130కి పైగా స్థానాల్లో ఆధిక్యం

### టీడీపీ చరిత్రలోనే అతిపెద్ద విజయం

### పార్టీలోని అచ్చెన్నాయుడు, బుచ్చయ్య చౌదరి, బాలకృష్ణ తదితర నేతల హ్యాట్రిక్ విజయం

ఏపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. ఒంటరిగానే 130కి పైగా స్థానాల్లో ఆధిక్యం సాధించింది. టీడీపీ చరిత్రలోనే అతిపెద్ద విజయం దిశగా దూసుకెళ్తున్న ఆ పార్టీలో పలువురు నేతలు హ్యాట్రిక్ విజయం సాధించారు. ఈ జాబితాలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బెందాళం అశోక్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, చినరాజప్ప, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవి, గద్దె రామ్మోహన్, నందమూరి బాలకృష్ణ ఉన్నారు. వీరందరూ హ్యాట్రిక్ గెలుపు రుచి చూశారు.



## ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై విజయసాయి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

రాష్ట్ర ప్రజలు కూటమికి తీర్పు ఇచ్చారన్న వైసీపీ నేత

ప్రజల తీర్పుని శిరసా వహిస్తామని ప్రకటన

వైసీపీ ఓటమిపై నేతలతో సమీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

సమీక్షల అనంతరం పార్టీ అధ్యక్షుడు జగన్ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తారని వెల్లడి



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయంపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రజలు కూటమికి అనుకూలంగా తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల తీర్పుని శిరసా వహించాల్సిందేనని, ఈ విధంగా నడుచుకోవడం రాజ్యాంగ బద్ధమైనదని ఆయన వ్యాఖ్యానించారు. వైఎస్సార్‌సీపీ ఎదుర్కొన్న ఓటమికి కారణాలను సమీక్షించుకోవాల్సి ఉందని, ఎక్కడ పొరపాటు జరిగింది? ఆ పొరపాట్లను ఎలా సరిదిద్దుకోవాలి? ప్రజలకు నచ్చనిది తాము ఏం చేశాం? తాము చేసిన పనులను ప్రజలు ఎందుకు ఆదరించలేదు? అనే విషయాలను కూలంకషంగా చర్చిస్తామని విజయసాయి రెడ్డి తెలిపారు. ప్రతి నియోజకవర్గ నాయకులు, నేతలు ప్రతి ఒక్కరితో సమీక్షలు నిర్వహించిన అనంతరం తమ పార్టీ అధ్యక్షుడు తదుపరి కార్యాచరణను చేపడతారని విజయసాయి రెడ్డి ప్రకటించారు.

## పవన్ కల్యాణ్ కు విజయతిలకం దిద్దిన అన్నా లెజ్నెవా...

పిఠాపురం విజేతగా పవన్ కల్యాణ్

వైసీపీ అభ్యర్థి వంగా గీతపై గెలుపు

హైదరాబాద్ నుంచి మంగళగిరి బయల్దేరి పవన్ కల్యాణ్

హారతి ఇచ్చి సాగనంపిన అన్నా లెజ్నెవా



జనసేనాని పవన్ కల్యాణ్ పిఠాపురంలో వైసీపీ అభ్యర్థి వంగా గీతపై నెగ్గడం తెలిసిందే. విజయోత్సాహంలో ఉన్న పవన్ కల్యాణ్ హైదరాబాద్ నుంచి మంగళగిరి బయల్దేరారు. ఈ క్రమంలో, పవన్ కల్యాణ్ కు ఆయన భార్య అన్నా లెజ్నెవా విజయతిలకం దిద్దారు. హారతి ఇచ్చి పవన్ కల్యాణ్ ను సాగనంపారు. పక్కనే పవన్ తనయుడు అకీరా కూడా ఉన్నారు. దీనికి సంబంధించిన వీడియోను జనసేన పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది.

## అమేథీలో స్మృతి ఇరానీపై కాంగ్రెస్ గెలవడంపై ప్రియాంకగాంధీ ట్వీట్

స్మృతి ఇరానీపై కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ విజయం

కిశోరీ లాల్ భయ్యా.. మీరు గెలుస్తారని నాకు ముందే తెలుసన్న ప్రియాంక

మీ విషయంలో ఎప్పుడూ సందేహించలేదన్న ప్రియాంక గాంధీ



అమేథీ నుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ గెలుపొందడం పై ప్రియాంకగాంధీ స్పందించారు. అమేథీ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. కానీ 2019లో స్మృతి ఇరానీ గెలిచారు. ఇప్పుడు కాంగ్రెస్ దానిని తిరిగి కైవసం చేసుకుంది. దీంతో ప్రియాంక గాంధీ సోషల్ మీడియా వేదికపై ఓ పోస్ట్ పెట్టారు. కిశోరీ లాల్ భయ్యా మీరు గెలుస్తారని నాకు తెలుసు... మీ విషయంలో తాను ఎప్పుడూ సందేహించలేదని పేర్కొన్నారు. మీకు, అమేథీ నియోజకవర్గంలోని నా ప్రియమైన సోదర, సోదరీమణులకు అభినందనలు అని రాసుకొచ్చారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఆశాభావాల ఆఖరి దశ

భారతదేశ జాతీయ ఎన్నికల చరిత్రలో అతి సుదీర్ఘమైనది అయిన 18వ సార్వత్రిక పోరు దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 57 లోక్‌సభా నియోజకవర్గాలలో శనివారం పోలింగ్‌తో ముగియనున్నది. భారతీయ జనతా పార్టీ గెలుపునకు కష్టపడవలసిన రాష్ట్రాలు, తన సంఖ్యా బలాన్ని మెరుగుపరచుకోగలనన్న ఆశాభావం ఉన్న ప్రాంతాలలో ఈ ఆఖరి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. 2019లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈ 57 స్థానాలలో 30ని మాత్రమే గెలుచుకున్నది. ఇండియా కూటమి 19 స్థానాలను గెలుచుకోగా 'అలీన' (ఏ కూటమిలోనూ భాగస్వామిగా లేని) పార్టీలు 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. 2019 అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూస్తే ఇండియా కూటమి మరో 12 సీట్లను అదనంగా గెలుచుకునే అవకాశమున్నది ఈ దశలో ఎన్డీఏ విజయావకాశాలు, ముఖ్యంగా బెంగాల్, ఒడిషా, పంజాబ్‌లలో గతంలో కంటే అధికంగానే ఉన్నాయి. కాగా ఈ దశలో ఎన్నికలు జరగనున్న స్థానాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత నియోజకవర్గం కూడా ఉన్నది. ప్రధానమంత్రి ప్రచారంపై పూర్తి శ్రద్ధ చూపించేందుకు వీలుగా ఈ ఏడో దశ ఎన్నికల నియోజకవర్గాలను నిర్ణయించారు. అందుకు తగ్గట్టుగానే అత్యధిక స్థానాలను గెలుచుకోవడానికి ఆయన ఉధృత ప్రచారం చేశారు. అయితే బీజేపీ శ్రేణులు ఊహించిన రీతిలో ఆ ప్రచారం విజయవంతంగా జరగలేదు.

బిహార్ భోజ్‌పూర్ ప్రాంతంలోని ఎనిమిది లోక్‌సభా నియోజకవర్గాలను గత సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ గెలుచుకున్నది. అయితే ఈసారి అవే నియోజకవర్గాలలో గెలవడం పాలక కూటమికి ఒక సవాల్‌గా ఉన్నది. 2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటే, ఈ 8లోని 6 నియోజకవర్గాలలో ఎన్డీఏ కంటే ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలకే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రస్తుత పొత్తుల ప్రకారం చూస్తే ఇండియా కూటమి మూడు నియోజకవర్గాలు జెహనాబాద్, పాటలీపుత్ర, అరాహ్‌లను తప్పక గెలుచుకుంటుంది. మరో 2 శాతం ఓట్లు అదనంగా లభిస్తే ఇండియా కూటమి గెలుచుకునే స్థానాల సంఖ్య 5కు పెరుగుతుంది. ఇండియా కూటమి కూడా 5 స్థానాలను గెలుచుకోవడానికి కృతనిశ్చయంతో కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్రీయ జనతా దళ్ '%వీఎ%' (ముస్లిం%-%యాదవ్) వ్యూహానికి స్వస్తి చెప్పి సకల సామాజికవర్గాలకు సమ ప్రాధాన్య మిచ్చే '%బా్ శ్ర్%' వ్యూహానికి ప్రాధాన్యమిస్తోంది.

ఉత్తరప్రదేశ్‌లో ఈ సార్వత్రిక ఎన్నికలు పూర్వాంచల్‌లోని 13 నియోజకవర్గాలలో ముగియనున్నాయి. 2019 లోక్‌సభ, 2022 అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ ఈ నియోజకవర్గాలలో మంచి ఫలితాలను సాధించింది. గత సార్వత్రిక ఎన్నికలలో 11 స్థానాలను కైవసం చేసుకున్నది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలలో గోరఖ్‌పూర్, వారణాసి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని అత్యధిక సీట్లను ఎన్డీఏ గెలుచుకున్నది. ఘాజీపూర్, ఘోసి లోక్‌సభా నియోజకవర్గాల పరిధిలోని అత్యధిక అసెంబ్లీ సీట్లు ఇండియా కూటమికి దక్కాయి. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులలో మార్పు వచ్చింది. మొత్తం మీద యూపీలో ఎన్డీఏ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులలో 45 శాతం మంది అగ్రకులాలవారు కాగా ఇండియా కూటమి అభ్యర్థులలో అగ్రవర్ణాలవారు 27.5 శాతం మంది మాత్రమే ఉన్నారు. పంజాబ్‌లో బీజేపీకి విజయావకాశాలు జారిపోయాయని చెప్పక తప్పదు. కొత్త సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతుల ఆందోళన బీజేపీ%-%అకాలీదళ్‌ల మధ్య 25 ఏళ్ల స్నేహ బంధం తెగిపోయింది. దరిమిలా గ్రామీణ సిక్కు రైతుల ఆగ్రహావేశాలను బీజేపీ చవిచూస్తోంది హిందూ ఓట్లను నిలుపుకోవడంతో పాటు హిందూ, సిక్కు దళిత ఓటర్ల మద్దతును సాధించుకోవడం ద్వారా కొద్ది సీట్లను గెలుచుకోవడానికి బీజేపీ శతథా ప్రయత్నిస్తోంది అదే సమయంలో కాంగ్రెస్, ఆప్ నుంచి చేర్చుకున్న సిక్కు నేతల సహాయంతో సిక్కు ఓటర్ల మద్దతును కూడా పొందేందుకు జాతీయ అధికార పక్షం ప్రయత్నిస్తోంది. అయితే ఈ ప్రయత్నాలతో లబ్ధి పొందడానికి బదులు ప్రస్తుతమున్న రెండు సీట్లలో ఒక దాన్నిగానీ లేదా రెండిటిని గానీ బీజేపీ కోల్పోయే అవకాశమున్నది. పంజాబ్‌లో ప్రధాన పోటీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్యే ఉన్నది. ఈ రెండూ ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కావడం విశేషం. హిందూ, సిక్కు ఓట్లను సాధించుకోగల ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొనడం ఆసక్తిదాయకంగా ఉన్నది. 2019లో కాంగ్రెస్ ఎనిమిది స్థానాలను గెలుచుకోగా బీజేపీ%-%అకాలీదళ్ కూటమి నాలుగు స్థానాలను గెలుచుకున్నది. ఆ సార్వత్రిక ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క స్థానాన్ని గెలుచుకున్న ఆప్ ఆ తరువాత 2022 అసెంబ్లీ ఎన్నికలలో ఐదింట నాలుగు స్థానాలను గెలుచుకుని రాష్ట్రంలో అధికారానికి వచ్చింది. ఆ ఫలితాల ప్రాతిపదికన చూస్తే ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో ఆప్ 11 స్థానాలను గెలుచుకోవచ్చు.

హిమాచల్‌ప్రదేశ్‌లో మొత్తం నాలుగు లోక్‌సభా నియోజకవర్గాలు ఉండగా కాంగ్రెస్ 2019లో ఒక్క స్థానాన్నీ గెలుచుకోలేకపోయింది. ఆ తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల బలాన్ని నిలుపుకోగలిగితే ఈ సారి సిమ్లా, హమీర్‌పూర్‌లను కైవసం చేసుకోగలుగుతుంది. ఆప్ ఓట్లు కూడా కలిస్తే కాంగ్రా నియోజకవర్గం కూడా కాంగ్రెస్‌కు స్వాయత్తమవుతుంది. నాలుగో నియోజకవర్గమైన మండీలో కాంగ్రెస్ విజయానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయి.పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రాబల్యమున్న ఉత్తర బెంగాల్, జంగల్‌మహల్ ప్రాంతాలలో ఎన్నికలు ఇప్పటికే ముగిసాయి. నేడు పోలింగ్ జరగనున్న కోల్‌కతా మహానగరంలోని లోక్‌సభ నియోజకవర్గాలు 2009 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటలుగా ఉన్నాయి. ఉత్తర కోల్‌కతా లేదా దక్షిణ కోల్‌కతా నియోజకవర్గాలలో ఒకటి తమకు దక్కగలదనే ఆశాభావం బీజేపీ శ్రేణులలో ఉన్నది. కోల్‌కతాలో ప్రధాన మంత్రి ర్యాలీలకు ప్రజలు పెద్ద సంఖ్యలో రావడం బీజేపీ ఆశాభావానికి బలం చేకూర్చుతుంది. బెంగాల్ ప్రజలపై బీజేపీ తన సైద్ధాంతిక ప్రభావాన్ని ఎంతగా చూపినప్పటికీ కోల్‌కతా నగరంలో తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించగల సత్తా బీజేపీకి లేదన్నదే పలువురి అభిప్రాయంగా ఉన్నది.

జార?ండ్‌లో నేడు పోలింగ్ జరగనున్న మూడు నియోజకవర్గాలలో ఒకటి మాత్రమే కాంగ్రెస్ చేతిలో ఉన్నది. 2019 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూస్తే ఆ మూడు స్థానాలూ ఎన్డీఏకే దక్కాలి. అయితే ప్రస్తుతం ఇండియా కూటమి, ఎన్డీఏ మధ్య తీవ్ర పోటీ ఉన్నది. ఈ మూడు స్థానాలను ఈ సారి తాను గెలుచుకోగలననే ఆశాభావం ఇండియా కూటమి శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

బీజేపీకి ఓట్లతో పాటు సీట్ల లబ్ధి కూడా తప్పక సమకూరే రాష్ట్రం ఏదైనా ఒకటి ఉంటే అది ఒడిషా అని చెప్పితీరాలి. ఈ రాష్ట్రంలో బీజేపీ, బిజూ జనతాదళ్ మధ్య తీవ్ర పోటీ నెలకొనివున్నది. లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఆఖరి దశలో ఆరు నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. 2019లో బిజూ జనతాదళ్ వాటిలో 4 స్థానాలను గెలుచుకున్నది. వాటి పరిధిలోని 42 అసెంబ్లీ సీట్లలో 33 ఆ పార్టీకే దక్కాయి. 2022లో జరిగిన పంచాయత్ ఎన్నికలలో బిజూ జనతాదళ్ ఆ నియోజకవర్గాలపై తన పట్టును మరింత పటిష్ఠం చేసుకున్నది. ఒడిషాలో బీజేపీ తన సీట్ల సంఖ్యను బాగా పెంచుకోవాలంటే ఈ ఆఖరి దశలో అత్యధిక సీట్లను గెలుచుకోవలసి ఉంది. అందుకు ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, ఆయన వారసుడుగా భావిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వికె పాండ్యన్‌పై తీవ్ర విమర్శలు చేస్తోంది. ఒడిషా అస్మిత (ఆత్మగౌరం) గురించి బీజేపీ నేతలు అధికంగా మాట్లాడుతున్నారు. మొత్తం మీద ఎన్డీఏ, ఇండియా కూటమి రెండూ ఈ ఆఖరి దశలో విజయం సాధించే ప్రాంతాలూ ఉన్నాయి, నష్టపోయే ప్రాంతాలూ ఉన్నాయి. 2019 అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూస్తే ఇండియా కూటమి ఈ దశ పోలింగ్‌లో మరో 12 సీట్లను గెలుచుకునే అవకాశమున్నది. యూపీ, బిహార్‌లలో ఇండియా కూటమికి, బెంగాల్, ఒడిషాలలో ఎన్డీఏకు విజయావకాశాలు గతంలో కంటే అధికంగా ఉన్నాయి. నేడు పోలింగ్ జరగనున్న స్థానాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత నియోజకవర్గం వారణాసి కూడా ఉన్నది.

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

### జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం

### రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం

### ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.


**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

### ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు

### తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి

### హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.

# శివాత్మిక.. బెడ్ పై హీటెక్కించే గ్లామర్ ట్రీట్



అందంతో పాటు మంచి టాలెంట్ ఉన్నప్పటికీ కూడా ఇండస్ట్రీలో హీరోయిన్ గా నిలదొక్కుకోవడం అంత సులువేమీ కాదు. వీటితోపాటు కాస్త అదృష్టం కూడా ఉండాలి. అంతే కాకుండా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు కూడా కలిసి రావాలి. ఇక ప్రస్తుతం ఆ దిశగా తన లక్కును పరీక్షించుకునే ప్రయత్నం చేస్తుంది శివాత్మిక రాజశేఖర్. జీవిత రాజశేఖర్ ల ఇద్దరు కూతుళ్లు కూడా ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా గుర్తింపును అందుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక అందులో శివాత్మిక రాజశేఖర్ కూడా కెరీర్ మొదటి నుంచి కూడా విభిన్నమైన కథలు సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక ఆమెకు ఇప్పటివరకు సరైన ఛాన్సులు అయితే దక్కలేదు. కానీ సోషల్ మీడియా మాత్రం గ్లామరస్ ఫోటోస్ తో ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుంది. రీసెంట్గా అమ్మడు బెడ్ అందంగా ఫోటోలు దిగి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. ఇక అందులో తన లెగ్స్ ఉండాల తో పాటు అందమైన చూపులతో ఫాలోవర్స్ కు మంచి గ్లామర్ ట్రీట్ అయితే ఇచ్చింది. ఈ బ్యూటీ గ్లామర్ పాత్రలకు తప్పకుండా న్యాయం చేయగలదు అని కూడా పాజిటివ్ కామెంట్స్ అయితే వస్తున్నాయి. గతంలో ఇంతకంటే గ్లామరస్ ఫోటోలను ఈ బ్యూటీ పోస్ట్ చేసింది. అయితే ఈ ఫోటోలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయని ఫాలోవర్స్ రియాక్ట్ అవుతున్నారు. ఇక దొరసాని సినిమాతో వెండి తెరకు పరిచయం అయిన శివాని సరైన సక్సెస్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ తన టాలెంట్ తో అమ్మడు ఏదో ఒక సినిమాలో అవకాశం దక్కించుకునే ప్రయత్నం చేస్తుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళంలో కూడా సినిమాలు చేస్తున్న ఈ భామ వీలైనంతవరకు తన పాత్రలకు ప్రాధాన్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది.

ఇక చివరిగా అయితే ఈ బ్యూటీ కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన రంగమార్తాండ సినిమాలో నటించి మంచి గుర్తింపు అందుకుంది. కానీ ఆ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. శివాత్మిక సినిమాలు ఫలితాలు ఎలా ఉన్నా కూడా ఆమె నటనకు మాత్రం పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. మరి రాబోయే అమ్మడు తన గ్లామర్ కు తగ్గట్టుగా ఏమైనా అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.





## సాంప్రదాయ నలుపు వస్త్రధారణలో శార్వరి వాఘ్ యొక్క ఫ్యాషన్ ఫ్లైర్

## శోభితా ధూళిపాళ యొక్క మిరుమిట్లు గొలిపే చీర లుక్ ప్రదర్శనను దొంగిలించింది

# మనుషి పాప లెగ్స్ మాయ.. స్టన్ అవ్వాల్సిందే..



మోడల్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న మనుషి చిల్లర్ 2017లో మిస్ ఇండియాతో పాటు మిస్ వరల్డ్ గా కిరీటం సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక తర్వాత ఆమెకు భారీ స్థాయిలో క్రేజ్ రావడం తో సినిమా ఇండస్ట్రీలో చాలా అవకాశాలు వచ్చాయి. అయితే మోడల్ గా ఉన్నప్పుడే ఈ బ్యూటీకి బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి కొన్ని ఆఫర్స్ అయితే వచ్చాయి. కానీ ఆమె మిస్ వరల్డ్ కిరీటం సొంతం చేసుకునే వరకు సినిమాలు చేయడానికి ఒప్పుకోలేదు ఇక ప్రస్తుతం కూడా బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె బిజీ అయ్యే ప్రయత్నం చేస్తుంది. మొదట కొన్ని ఛాలెంజింగ్ పాత్రలు సెలెక్ట్ చేసుకుంది కానీ అవేవీ కూడా ఈ బ్యూటీ కెరియర్ కు అంతగా హెల్ప్ అయితే కాలేదు.